వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- ఎమ్మెల్యేకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు
- బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

సుభాష్‌నగర్‌లో కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్,అక్టోబర్19: ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించడంతో పాటు కాలనీలను ఆదర్శవంతగా తీర్చిదిద్దిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు సూదుల సంపత్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా అన్నారు. గురువారం డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్ ఫేస్-1 కాలనీలో జరిగిన చేరికల సభలో కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంపత్‌గౌడ్ మాట్లాడుతూ కేవలం ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీ ఫేస్-1లో రూ. సుమారు 4 కోట్ల వ్యయంతో సీసీరోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీహాల్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించిన ఎమ్మెల్యే వివేకానంద్ పనితీరుతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్‌ను భారీ మేజార్టీతో గెలిపించుకునేందుకు సైనికుల్లా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిన డివిజన్ ఉపాధ్యక్షులు బిక్షపతిగౌడ్, సహాయ కార్యదర్శి విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపిరెడ్డి, సీనియర్ నాయకులు పరమేశ్వర్‌గౌడ్, రమేశ్, సత్యరామ్, రామాంజనేయులు, నరేంద్రమోహన్, శ్రీధర్, కరుణాకర్‌రెడ్డి, సోమయ్య, శివకుమార్, సాయి, వసంత్, ధనుష్ రెడ్డి, శిరీష్, శైలజతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరికలు

జీడిమెట్ల, అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్, టీడీపీ ల నుంచి 100 మందికి పైగా కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం సుభాష్‌నగర్ చివరి బస్టాప్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం రెడ్డి, సతీష్ గౌడ్, టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి దుర్గారావుల ఆధ్వర్యంలో సుమారు 100 మంది అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలను కప్పి ఎమ్మెల్యే సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు మన్నెరాజు, బొబ్బ రంగారావు, టీ.లక్ష్మారెడ్డి, అడపా శేషు, పద్మజా, మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సత్యమూర్తి, లాల్ రాజు, బాల కుమార్, అమర్‌నాథ్ రెడ్డి, నాగ ప్రసాద్, నారాయణ, మురళీ రాజు, నాగేశ్వర్ రావు, కృష్ణ , శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద్‌కు మద్దతుగా ఆర్యవైశ్యుల ఏకగ్రీవ తీర్మానం

జీడిమెట్ల, అక్టోబర్ 19 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ గెలుపు కోరుతూ సుభాష్‌నగర్ డివిజన్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గురువారం సుభాష్‌నగర్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు దుర్గారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి రానున్న అసెంబ్లి ఎన్నికల్లో తమకే మద్దతు అని ఎమ్మెల్యేకు ఏకగ్రీవం చేసి తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముచ్చటగా మూడవ సారి హైట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మేజార్టీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నెరాజు, బొబ్బ రంగారావు, కర్ధాస్ రాజశేఖర్, అడపా శేషు, పద్మజా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రకాశ్ గుప్త, అశోక్ గుప్త, బీమేష్ గుప్త, కిరణ్ గుప్త, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



కె.పి.వివేకానంద్ గెలుపు కోరుతూ ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

'అన్నొచ్చిండు..వివేకన్నొచ్చిండు' పాట ఆవిష్కరణ

పేట్‌బషీరాబాద్ క్యాంపు కార్యాలయంలో పాటల సీడీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు

కుత్బుల్లాపూర్,అక్టోబర్19: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జరగబోయే జన్మదిన వేడుకల సందర్భంగా కేపీ యువసేన సభ్యులు విజయ్,గౌతమ్‌ల ఆధ్వర్యంలో ప్రముఖ సీని గాయకురాలు గీతామాధురి, పర్ణిక నేపద్య స్వరంతో రూపొందించిన అన్నొచ్చిండు..వివేకన్నొచ్చిండు అనే పాటను గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, పార్టీ శ్రేణులు, యువకులు పాల్గొన్నారు.

ఫాం 12డీ సేకరణలో బీఎల్‌వోలు

మియాపూర్, అక్టోబరు 19 : వృద్ధులకు తొలిసారిగా ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిన నేపథ్యంలో..శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇందుకు సంబంధించిన సమ్మతి దరఖాస్తులను చేపడుతున్నారు. ఈ మేరకు ఆర్‌వో ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్‌పల్లి సర్కిళ్ల పరిధిలో బీఎల్‌వో సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు ఓటరు జాబితా ఆధారంగా 80 ఏండ్లకు పైబడి వయసున్న వృద్ధుల నివాసాలకు వెళుతున్నారు. ఇంటి నుంచే ఓటు వేయాలనుకునే వృద్ధుల నుంచి ఫాం 12 డీని వారి సమ్మతితో సేకరిస్తున్నారు.

వాహనాల తనిఖీలు

తనిఖీల్లో పాల్గొన్న మేడ్చల్ డీసీపీ శబరీష్, దుండిగల్ సీఐ రామకృష్ణ తదితరులు

దుండిగల్,అక్టోబర్19: ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలను మమ్మురం చేశారు. దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధి, గాగిల్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద గురువారం నిర్వహించిన తనిఖీలల్లో మేడ్చల్ డీసీపీ శబరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదరు రహదారిలో రాకపోకలు కొనసాగిస్తున్న వాహణాలను స్వయంగా తనిఖీ చేశారు. తనిఖీలల్లో దుండిగల్ సీఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT MEDCHAL
O.S.No. 576 OF 2023
Between:
Smt. Sabbineni Mahadevi & another ...PLAINTIFFS
AND
1. The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...DEFENDANTS
NOTICE
Please take notice that the Plaintiffs namely 1) Smt. Sabbineni Mahadevi and 2) Master Sabbineni Harshith have filed the above suit vide O.S.No. 576 of 2023 pending before the Principal Junior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal to declare them as Legal Heirs and Successors of Late Sabbineni Praveen and the above Suit stands posted to 01-11-2023. If any person/s is having any right, title or interest may appear before the Hon'ble Court either in person through an Advocate with your defence if any, may appear before the Hon'ble Court at 10:30 A.M. on the above said date, failing which the matter will be heard and decided Ex-Parte.
//BY ORDER OF THE HON'BLE COURT//
PAPAIAH PEDDAKULA, Advocate
Flat No. 202, Classic Emerald Apartment, Behind Joy-Alukkas, Durga Nagar, Panjagutta, Hyderabad-500 082,
Cell: 9949925057.

ప్రభుత్వ విప్‌ను కలిసిన ప్రజలు..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు, బీఆర్ఎస్ నేతలు

దుండిగల్,అక్టోబర్19: ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు/బస్తీలకు చెందిన సంక్షేమసంఘాల నేతలు,ప్రజలు,యువజన సంఘాల నేతలు గురువారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ,తమ కాలనీలు/బస్తీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాంటూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ రాజు స్పష్టం చేశారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా..

తనను కలిసేందుకు వచ్చిన ప్రజలతో సమావేశమై సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్,అక్టోబర్19: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు గురువారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కృష్ణ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకువెళుతున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ వార్డులకు చెందిన ప్రజలు,సంక్షేమసంఘాల నేతలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు..అన్నదానాలు

కుత్బుల్లాపూర్ గ్రామంలో అమ్మవారి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత కేఎం ప్రతాప్

కుత్బుల్లాపూర్,అక్టోబర్19: కుత్బుల్లాపూర్ గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద గురువారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనం ఇవ్వడంతో ప్రత్యేక పూజలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేఎం ప్రతాప్‌హజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గాంధీనగర్ దుర్గామాత మండపంలో ..

జగద్గిరిగుట్ట, అక్టోబర్19: ఆధ్యాత్మికవేడుకలతో ఐక్యత, శాంతి పెరగాలని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అకాంక్షించారు. గాంధీనగర్ దుర్గామాత మండపంలో గురువారం కల్చరల్‌యాత్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. అతిథిగా హాజరైన కార్పొరేటర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ నేతలు జల్ధారాఘవులు, ఎర్వశంకరయ్య, చింతయ్య, లక్ష్మినాథ్, విజయ్, నీలగిరి పాల్గొన్నారు.